
పెద్దకథ

# మనిషీ-పశువూ

పి.రామకృష్ణారెడ్డి



### కథ పుట్టిన కారణం

రాయలసీమలో మనుషులు నివసించే ఇండ్లలోనే పశువులుంటాయంటే రంగనాయకమ్మగారు ఆశ్చర్య పోయినారు. స్థలవసతీ, ఆర్థికవసతీ వున్నవాళ్ళు కూడా ఎందుకట్లావుండాలన్నది ఆమె సందేహం. అక్కడి ఇండ్లలో భార్యాభర్తలకు విడిగా గదులుండ వన్న సంగతి కూడా ఆమెకు ఆశ్చర్యమే కలిగించింది.

ఆమె ప్రశ్నలకి నాకు తోచిన జవాబులివ్వాలన్న ఆలోచనా, రాయలసీమ జీవితంలో ఇంత ముఖ్యమైన అంశాన్ని అక్కడి రచయితలెవరూ ఎందుకని ప్రత్యేకంగా చెప్పలేదో అన్న ఆలోచనా... యీ కథ పుట్టడానికి కారణం.

-రచయిత

పొద్దున జరిగిన గొడవను గురించి ఆలోచిస్తున్నాడు రామిరెడ్డి. ఇంతకు ముందుకూడా వాళ్ళిద్దరూ ఆ విషయంలో రెండుమూడుసార్లు వాదించుకున్నారు కానీ, ఇంతవరకూ రాలేదు. ఇప్పుడు నలుగురూ పోగై వినేదాకా వచ్చింది. తండ్రి దిక్కు చెప్పాల్నా, కొడుకు దిక్కు చెప్పాల్నా తనకు తెలీడం లేదు. తండ్రి చెప్పేది తరతరాలుగా వస్తున్న పద్ధతి...ఆపద్ధతి ప్రకారమే వుందామనేది. తరతరాలుగా వస్తున్నా సరైన పద్ధతి కాదని తెలిసినాక మార్చుకోవాలి...అన్నది కొడుకు చెప్పేది.

ఇంటి ముందు నులక మంచంలో కూచొనున్న రామిరెడ్డి కొంచెం అశాంతిగా కదిలి, బనీను జేబులో నుంచీ అగ్గిపెట్టె, బీడీతీసి ముట్టించినాడు. మసక మసక చీకట్లు కమ్ముతున్నాయి. గోడకున్న కొయ్యల మీద కోళ్ళు ఉడగబోయే ముందుచేసే చప్పుళ్ళు, చిన్న చిన్న పోట్లాటలు, సర్దుబాట్లు. రెండుమూడు బారల దూరంలో, వులిపికోడెకు వుడుకు నీళ్ళతో పయి కడుగుతున్న కిట్టన్న. బరువు పని చేసివచ్చినప్పుడు ఉడుకునీళ్ళతో ఎద్దులకు పయికడుగుతాడు కిట్టన్న. నీళ్ళు మరీ ఉడుగ్గా వున్నాయేమో, కోడె అటూ ఇటూ కదుల్తూ చిర్రుబుర్రులాడుతుంటే అదిలిస్తున్నాడు కిట్టన్న. వీధి దుమ్ము తడిని పీల్చుకుంటున్న వాసన, బీడీ ఇస్తున్న వెచ్చదనంతో కలిసి..ఆలోచనల వత్తిడిని తగ్గించిందిమో, రామిరెడ్డి కాళ్ళు చాచుకుని మంచంలో వత్తిగిలిపండుకున్నాడు. మోచెయ్యిమీద ఆన్చి సగం వత్తిన ఎడమ చెయ్యి అరచేతిమీద తలవాల్చుకుని, అరమోడ్పు కళ్ళతో కుడిచేతిలో వున్న బీడీ పొగను

భర్తను చంపినవాళ్ళను చంపేవరకూ జుట్టుముడువననీ, బొట్టు తుడవననీ వాళ్ల భార్యలు ప్రతిజ్ఞ చేసి, ఆవిధంగా చేసినాక, విధవలౌతారటగదా...అనడిగే వాళ్లు. సినిమాల్లోనూ, పత్రికల్లోనూ వచ్చే రకరకాల కతల్ని నమ్మేవాళ్ళేమో... అట్లా అడిగేవాళ్ళు.

పీలుస్తున్నాడు. చూడ్డానికి ఆయన ఏమీ ఆలోచించకుండా హాయిగా బీడీ పీలుస్తున్నట్టు కనిపిస్తోందికానీ, బీడీనుంచీ లేచే సన్నని పొగమాదిరి, ఆయన లోపల ఆలోచన సాగుతోనే వుంది.

"మనుసులూ, పసులూ కల్సి వుండడమనేది మాఅబ్బబ్బల తరాల నుంచి వుందిక్కడ. నువు జెప్పినట్టూ పసుల్తో వుంటే రోగాలొచ్చేది నిజమైతే వాళ్ళెవరూ బతికి వుండ గూడ్దుమల్ల. యాన్నో పసులు యేరుగా మనుసులు యేరుగా వుండారని, మనమూ అట్టనే వుండాలా? ఎక్కడి పద్ధతి అక్కడ్డి. ఇది మంచిది కాదని వాళ్ళంటే, వాళ్ళది మంచిదికాదని మనమూ అనొచ్చు " ఇది తన తండ్రి వాదన. "యాన్నో పసులు యేరుగా, మనుసులు యేరుగా వుండారని" అని ఆయననే మాటలవెనక ఒక కత వుంది. నిజానికి అది జరక్కపోతే, పసులు వేరుగా వుండాలని ఇప్పుడు మధు అంత పట్టుపట్టేవాడు కాదేమో! రెన్నెళ్ళ కిందట మధు స్నేహితులొచ్చి, నాలుగైదురోజులున్నప్పుడు జరిగిందంతా మనసులో తిరిగింది రామిరెడ్డికి.

ఇద్దరివీ పల్లెటూళ్ళేనంట. ఒకర్ది గుంటూరు జిల్లా, మరొకర్ది కృష్ణాజిల్లా. మధుకు మొదట హైదరాబాద్‌లో పరిచయమైనారట. ఆ పరిచయం స్నేహమై ముగ్గురూ జాబులు రాసుకునే వరకూ వచ్చింది. వాళ్ళ జాబులొచ్చినప్పుడల్లా యేమేం రాసిందీ మధు చెప్పేవాడు. ఆ జాబుల్లో రాయలసీమను గురించి యేవేవో అడిగేవాళ్ళు. రాయలసీమ కొట్లాటల్లో ఆడోళ్ళు, పిల్లోళ్ళుగూడా బాంబులు వేసుకుంటారట గదా...అని అడిగేవాళ్ళు. ఇండ్లలోనే అందరూ బాంబులు తయారుచేసుకుంటారట కదా...అనేవాళ్ళు. భర్తను చంపినవాళ్ళను చంపేవరకూ జుట్టు ముడువననీ, బొట్టు తుడవననీ వాళ్ల భార్యలు ప్రతిజ్ఞ చేసి, ఆవిధంగా చేసినాక, విధవలౌతారటగదా...అనడిగే వాళ్లు. సినిమాల్లోనూ, పత్రికల్లోనూ వచ్చే రకరకాల కతల్ని నమ్మేవాళ్ళేమో... అట్లా అడిగేవాళ్ళు. వాటన్నిటికీ జవాబుగా "ఒకసారి ఇటువైపు వచ్చి చూసి వెళ్ళండి. అటువంటి కతల్లో నిజమెంతో, కల్పనెంతో మీకే అర్థమవుతుంది" అని మధు రాయడంతో వాళ్ళొచ్చినారు.

వాళ్ళు వేటినైతే వింటూ చదువుతూ ఆశ్చర్యపడుతూ వచ్చినారో...అవన్నీ అట్లాలేవని వాళ్ళకు అర్థమయింది. ఇక్కడివాళ్ళు జేబుల్లోనో, చేతిసంచుల్లోనో బాంబులు వేసుకుని తిరుగుతుంటారని వాళ్ళు అనుకున్నారు. తీరాచూస్తే...ఇక్కడివాళ్ళకూ మంచీమర్యాదా తెలుసుననీ, మామూలు మనుషులూ, కొట్లాటలు యేమాత్రం ఇష్టంలేని వాళ్ళూ ఎంతో మంది వున్నారనీ అర్థమయింది. అంతవరకూ వున్న వాళ్ళ ఆశ్చర్యం ఆ విధంగా తేలిపోయినా, కొత్త ఆశ్చర్యం మళ్ళీ పట్టుకుంది వాళ్ళను. ఇక్కడ మనుషులూ పసులూ కలిసివుండడం, చూడకపోతే, నమ్మలేనంత ఆశ్చర్యంగా వుందంట. పాత ఆశ్చర్యం చూసినాకపోతే, కొత్త ఆశ్చర్యం చూసినాకవచ్చింది. ఆ నాలుగురోజుల్లోనూ ఏదో ఒక సందర్భంలో దీన్ని గురించీ మాట్లాడినారు. ఇంకోటి కూడా వాళ్ళకు ఆశ్చర్యంగానే కనిపించింది. అది...రెండుమూడు జంటలున్న ఇంట్లోకూడా ఎవరికీ ప్రత్యేకంగా గదులంటూ లేకపోవడం. ఇది సున్నితమైన విషయం కనుక, మొదటి దానంత ఎక్కువగా చర్చించలేకపోయినట్టుంది.

## "ఇక్కడి వూళ్ళల్లో అంతా ఇంతేనా? పశువుల్ని ఇంట్లోనే వుంచుకుంటారా?"

అప్పటికి ఎన్నోసార్లు అడిగిన ఆ ప్రశ్నను, మొదటంత ఆశ్చర్యంతోనే అడిగినాడు భానుమూర్తి. "ఆ...." అన్నాడు మధు నవ్వుతూ. అతనూ నవ్వాలని ప్రయత్నించినట్టుంది కానీ, నవ్వలేకపోయినాడు. "ఎందుకని? నీలాంటి చదువుకున్నోళ్ళయినా అది మంచిది కాదని చెప్పొచ్చుగా..." మధు మాట్లాడలేదు. ఏదో చెప్పాలనుకున్నాడు కానీ, ఆగిపోయినాడు. "సదువుకున్నోళ్ళొచ్చి ఏం చెప్పాలంటావేమాకు?" అని ముసలాయన రంగంలో కొచ్చినాడు. ఆయనకప్పటికే లోలోపలవాళ్ళ మీద కోపం వుంది. నిజానికి వాళ్ళు అంతగా గుచ్చిగుచ్చి అడగడం తనకూ నచ్చలేదు. అయితే, అక్కడోళ్ళకు ఇవి రెండూ విచిత్రంగానే వుంటాయని ఇంతకు ముందే తెలుసు కనుక, ముసలాయనకున్నంత చిరాకు రాలేదు. అట్లాంటి వాళ్ళను రమ్మన్నందుకు మధుమీద కూడా కోపమొచ్చేనేమో...." సదువుకున్నోళ్ళొచ్చి ఏం చెప్పాలంటావే?" అన్నది ఆయన.

భానుమూర్తి కిదంతా తెలిసినట్టులేదు, లేక, తెలిసినా పట్టించుకోలేదో!

"పశువుల్ని మనతో పాటు వుంచుకోకూడదు కదండీ" అన్నాడు.

"ఎందుకుంచుకోకూడదూ?" అన్నాడు ముసలాయన మొండిగా.

"వాళ్ళకేదో కొత్తగా కనిపించి అడుగుతున్నార్లే. దాన్ని అంతగా పట్టిచ్చుకోడం ఎందుకు?" అని తను అంతకు ముందు అంటే....

"వాళ్ళకంత పట్టింపు ఎందుకు? పొద్దాక దాన్ని గురించీ మాట్లాడేదేంది? యాన్నుంచో వొచ్చినోళ్ళు మర్యాదగా రెండ్రోజులుండాల, పోవాల. ఇక్కడోళ్ళు మనుసులు కానట్టు మాట్లాడితే వాళ్ళు మండదూ మల్ల?" అన్నాడు కనుక, అప్పుడు తనేం మాట్లాడలేదు.

"ఎందుకుంచుకోకూడదూ?" అన్న ప్రశ్నకు ఇద్దరూ ముఖాలు చూసుకున్నారు. ముసలాయన ధోరణి ప్రసాద్ గ్రహించినట్టుంది. "వూరుకో...ఇక మాట్లాడవద్దు" అన్నట్టు భానుమూర్తికి సైగ చేసినాడు. భానుమూర్తికి వూరికే వుండటం సాధ్యంకానట్టుంది.

"ఆరోగ్యానికి మంచిదికాదు కదండీ" అన్నాడు. అతను కొంచెం అమాయకుడేమో...అనిపించింది.

"ఎందుకు మంచిది కాదు? మా ఆరోగ్యాలకేమయింది? ఇక్కడోళ్ళు ఒక్కొక్కరు డెబ్బయేళ్ళు, ఎనభైయేళ్ళు ఆరోగ్యంగా బతికినారు. ఎప్పుడన్న ఎవరికన్న రోగాలొచ్చినా, పసుల్తో కల్సి వుండడంవల్ల వొచ్చినట్టు డాక్టర్లు అప్పుడూ చెప్పలా, ఇప్పుడూ చెప్పలా..." ఆఖర్న నవ్వినాడుకానీ, అదీ కటువుగానే వుంది.

"అయితే, కలిసివుండొచ్చని ఏ డాక్టరన్నా చెబుతాడేమో కనుక్కుందామా?"

"అక్కర్లేదు. డాక్టర్లు చెప్పింటే మేం వుండడం లేదు. వాళ్ళో, మీరో వద్దంటే వుండకుండాపోం. ఆరోగ్యానికి మంచిది కాదన్నందుకు చెప్పినాను. పోనీ, మీ పక్కన పసుల్ని కడగా పెడ్తారు కదా! ఏ రోగాలూ రాకుండా వుండారామల్ల?" సవాల్ చేస్తున్నట్టు అన్నాడు.

ఈసారి ప్రసాద్ జోక్యం చేసుకుని...

"పోనీండి, ఇది వాదంతో తెగేది కాదు. ఇక్కడి పద్ధతి ఇది, అక్కడి పద్ధతి అది" అన్నాడు.

"అక్కడి పద్ధతి అది, ఇక్కడి పద్ధతి ఇది, సరే, అక్కడ ఆ పద్ధతీ, ఇక్కడ యీ పద్ధతీ ఎందుకున్నట్టు? కారణాలేమిటి? ఏ పద్ధతి మంచిది? అని ఆలోచించడం తప్పేం కాదుగా. అందులో వివాదపడాల్సిన అవసరమేముంది?" అన్నాడు, అందరి వైపూ నిదానంగా చూస్తూ. ఇప్పుడు భానుమూర్తి అమాయకుడనిపించడం లేదు. భానుమూర్తి చెప్పింది మధుకు నచ్చినట్టుంది. చూపులో మెచ్చుకోలు కనిపించింది.

"ఏ పద్ధతి మంచిది అంటే, ఎవరి పద్ధతి వాళ్ళకు మంచిది" అన్నాడు ముసలాయన.

"అదే నేను చెబుతున్నదీ" అన్నాడు ప్రసాద్ గట్టిగా, కొంచెం అసాధారణంగా. 'ఇంతటితో యీ అనవసర వివాదం ముగిస్తే బావుంటుంది,' అనుకుంటున్నట్టుంది అతను. భానుమూర్తి, ప్రసాద్‌కేసి చిరాగ్గా చూసినాడు. "ఎవరి పద్ధతి వాళ్ళకు మంచిదిగా వుండదు. మంచి పద్ధతి మాత్రమే అందరికీ మంచిదిగా వుంటుంది. 'పశువులూ మనుషులూ కలిసి వుండకూడదు' అనేది మనుషుల ఆరోగ్యానికి సంబంధించిన అంశం. అలా వుండటంవల్ల మాకేమైనా రోగాలొచ్చాయా? అలా లేనందువల్ల మీకు రోగాలు రాలేదా? ఇటువంటి ప్రశ్నలు సరైనవికావు. ఎందుకంటే, ఆ దృష్టితో పరిశోధిస్తే తప్ప అవి తేలేవి కావు. అనారోగ్యంతో ఎక్కువ కాలమూ బతకొచ్చు. ఆరోగ్యంతో వుండి త్వరగా మరణించనూవచ్చు. అయినా, ఆరోగ్యంగా బతకడాన్నే కోరుకుంటాం. పశువుల్ని వేరుగా వుంచడంవల్ల ఆరోగ్యానికి మంచిదని మేం అనుకున్నాం. కలిసివుండడంవల్ల ఏ లాభాలున్నాయనుకుంటున్నారో చెబుతారా?" అనడిగినాడు భానుమూర్తి

"అక్కర్లేదు. డాక్టర్లు చెప్పింటే మేం వుండడం లేదు. వాళ్ళో, మీరో వద్దంటే వుండకుండాపోం. ఆరోగ్యానికి మంచిది కాదన్నందుకు చెప్పినాను. పోనీ, మీ పక్కన పసుల్ని కడగాపెడ్తారు కదా! ఏరోగాలూ రాకుండా వుండారామల్ల?"

నవ్వుతూ.

"మీ ఆలోచనంతా లాబాలమీదనే! మొదట్నించీ అంతే, స్వార్ధపరులు. మీ చదువులూ తెలివితేటలూ అందుకే పనికొచ్చినాయి. మేమట్టాటివాళ్ళం కాము. మీకూ, మాకూ ఒక్క పద్ధతి ఎట్టుంటాది మల్ల?" అంటూ, చీదరించుకుంటూ వెళ్ళిపోయినాడు.

"లాభమంటే ఆర్థికలాభం అనికాదు. ప్రయోజనం...." అని భానుమూర్తి వివరించబోతున్నా, ఆయనవి వినిపించుకోలేదు. గట్టిగా నవ్విన భానుమూర్తితో పాటు, ప్రసాద్, తనూ, మధూ కూడా నవ్వినారు. వాళ్ళవైపు వాళ్ళనందర్నీ 'స్వార్ధపరులు' అని తిట్టినా భానుమూర్తి నొచ్చుకోనందుకు సంతోషం కలిగింది. ఆ సంతోషంలో ...అనాలోచితంగా ఒక ప్రశ్న వేసినాడు.

"పశువుల్తో కలసివుండటం ఆరోగ్యానికి మంచిది కాదంటే, పట్నాల్లో కుళ్ళు కాల్వల పక్కన పందుల్తో కలిసి వుండేవాళ్ళ సంగతేంది?"

"వాళ్ళు గత్యంతరం లేక వుంటున్నవాళ్ళు, వాళ్ళ ఆరోగ్యం మీద ఆ ప్రభావం వుంటుంది. స్థలవసతీ, ఆర్థికవసతీ వుండీ కూడా పశువుల్తో కలిసి వుంటూ, దాన్ని సమర్ధించుకోవడం గురించి మనం మాట్లాడుతున్నది" అని భానుమూర్తి అనడంతో, తన పొరపాటు తెలిసివచ్చింది.

"స్థలవసతీ, ఆర్థికవసతీ వుండీ కూడా పసుల్తో కలిసి ఎందుకుంటున్నారో సెప్పుమల్ల?" అంటూ మళ్ళీ వచ్చిన ముసలాయన భానుమూర్తిని నిలదీసినట్టు అడిగినాడు.

"అది మీరు చెప్పాలి. నేనెలా చెప్పగలను? నిజానికి మీరడిగింది నేను మిమ్మల్ని అడుగుతున్నదే"

"అహ...దాన్ని గురించి నువ్వేమనుకుంటున్నావో సెప్పు?"

"ఇక్కడ 'నువ్వు' అనడమే అలవాటు" అని వివరించాడు మధు.

వాళ్ళు "మీరు" అంటూంటే, ముసలాయన "నువ్వు నువ్వు" అనడం గురించి యేమనుకుంటారోనని అన్నట్టుంది.

"దానిదేముంది? ఆయన పెద్దవారు. అలాంటి అలవాటువల్ల వచ్చే నష్టం లేదు కానీ ఇలాంటి అలవాటు వల్లనే...." అని, ఆపి నవ్వినాడు భానుమూర్తి. 'అసాధ్యుడే' అనిపించింది. ముసలాయనకు పుండుమీద కారం చల్లినట్టయిందేమో!

"నేనడిగిందానికి జవాబు సెప్పుమల్ల?" అని తగులుకున్నాడు. భానుమూర్తి ఒక్క క్షణం మౌనంగా వుండి, ఆ తర్వాత దృఢంగా అన్నాడు.

"ఎందుకుంటున్నారంటే, అలావుండకూడదన్న ఆలోచన రాకపోవడంవల్ల"

"అంటే, మా కెవ్వరికీ మీయంత తెలివి లేదనా?"

"తెలివి సంగతి తేలీదు, ఆలోచన రాలేదంటున్నాను"

"అదేలే...ఎట్టంటే ఏంది? తెలివిలేకనే గదా ఆలోచనరాన్ది"

"కాదు, ఆరెండూ వేరు వేరు...."

ఆయన వినిపించుకోలేదు, అతన్ని మాట్లాడనివ్వలేదు.

"మొదట్నుంచీ మీకున్న రోగమే ఇది. మా అంత తెలివైనోళ్ళు లేరనుకుంటారు. అసలు రోగాన్నట్టాపెట్టుకుని, మేం ఆరోగ్యంగా వుండామనుకుంటున్నారు! మీ సంగతి తెల్చే మేం ఓం ప్రధమంలో మీతో కల్చమని చెప్పింది. అప్పుడు రాయల్సీమకు నీళ్ళిస్తామనీ, ముందు సీమ అవసరాలు తీర్చినాకి మాసంగతి చూసుకుంటామనీ, హైకోర్టు ఇస్తామనీ, అదిస్తామనీ, ఇదిస్తామనీ ఉత్తుత్తమాటల వొప్పందం చేసుకున్నారు. ఏమయింది వొప్పందం? మీరేమో రెండుపంటలు పండిచ్చుకుంటా హాయిగా వుంటే, మేం ఏటా కరువుల్తో సచ్చిపోతా వుండాం. కిష్ట నీళ్ళు మాకు రాకూడదు. రాకుండా సెయ్యడానికి పులిచింతలను తీసుకొచ్చినారు. తెలంగాణోళ్ళు తెలివిలేనోళ్ళు, రాయల్సీమోళ్ళు తెలివి లేనోళ్ళు, మేం ప్రపంచంలోకెల్లా తెలివైనోళ్ళం...ఇదీ మీ తత్వం" ఆవేశంతో ఇక మాటలు రానట్టు, బుసపెడుతూ ఆగిపోయినాడు.

మీ సంగతి తెల్చే మేం ఓం ప్రథమంలో మీతో కల్చమని చెప్పింది. అప్పుడు రాయల్సీమకు నీళ్ళిస్తామనీ, ముందు సీమ అవసరాలు తీర్చినాకి మాసంగతి చూసుకుంటామనీ, హైకోర్టు ఇస్తామనీ, అదిస్తామనీ, ఇదిస్తామనీ ఉత్తుత్తమాటల వొప్పందం చేసుకున్నారు.

వాళ్ళిద్దరికీ ఆంధ్రదేశ రాజకీయచరిత్ర అంతగా తెలిసినట్టులేదు. అందువల్ల, ఆయన చెప్పిన సంగతులు ఏసందర్భంలోనివో గ్రహించలేకపోయినారు. కాకపోతే, ముసలాయనకు తమ ప్రాంతం వాళ్ళమీద ఏదో కోపం వుందని అర్ధమైనట్టుంది. వాళ్ళిద్దరితో ఆయన అంత పెడసరంగా ఎందుకుంటున్నాడో తనకూ అర్థమయింది. ఆయన రాయలసీమలో నీటి ప్రాజెక్టులకోసం సాగిన ఉద్యమాలలో పాల్గొన్న మనిషి. సర్కారుజిల్లాల వాళ్ళు రాయలసీమవాళ్ళను ఎన్నిరకాలుగా మోసం చేసినారో, సమయం వచ్చినప్పుడల్లా చెబుతుంటాడు. తనూ, మధూ ఎన్నోసార్లు వింటూ వచ్చిందే. అందుకు, వీళ్ళమీద విరుచుకపడితే ఎట్లా? ఆమాట అడగనే అడిగినాడు మధు.

పాలిచ్చే ఎనుము సస్తే అమ్మ సచ్చినట్టూ, ఎద్దుసస్తే నాయిన సచ్చినట్టూవుంటాది మాకు. అట్టాంటిది జరిగితే ఎంతనష్టమొచ్చిందీ లెక్కవేసుకుంటారు మీరు. మీకు మీ ఆరోగ్యాలు ముఖ్యం. అందుకే వాట్ని దూరంగా పెట్టి, అప్పుడప్పుడూ సూసివస్తావుంటారు.

"దానికీ దీనికీ ఏం సంబంధం?"

"సంబంధం లేకుండా ఎట్టపాయె? వాళ్ళు అట్టాటి స్వార్థపరులు కాబట్టే పసుల్ను దూరంగా పెట్టినారంటా"

"అందులో స్వార్థమేముంది?" అనడిగినాడు ప్రసాద్.

"కాక? మా ఆరోగ్యాలకన్నా, ప్రాణాలకన్నా పసులెక్కువ మాకు. జాగాలున్న, లెక్కవున్న మేం వాట్ని కడగాపెట్టకుండా కల్సి వుండేది అందుకే. మాకూ, మా పసులకూ అట్టాటి సంబంధం. వాటికి సేతులారా మేతా నీళ్ళూ పెట్టి, ఎనుములైతే పాలు పిండుకుంటానో, ఎద్దులైతే సేద్యం సేస్తానోవుంటే, ఎంత సంతోసంగా వుంటాదో మీకేం తెల్చు? పాలిచ్చే ఎనుము సస్తే అమ్మ సచ్చినట్టూ, ఎద్దుసస్తే నాయిన సచ్చినట్టూవుంటాది మాకు. అట్టాంటిది జరిగితే ఎంతనష్టమొచ్చిందీ లెక్కవేసుకుంటారు మీరు. మీకు మీ ఆరోగ్యాలు ముఖ్యం. అందుకే వాట్ని దూరంగా పెట్టి, అప్పుడప్పుడూ సూసివస్తా వుంటారు. వాటి మేతా నీళ్ళకు జీతగాళ్ళను పెట్టుకుంటారు. పసులు మీకు ఆస్తిలో భాగం, మాకు మాలో భాగం. అదే మీకూ మాకూ తేడా" ఎంతో ఆవేశంగా చెప్పినాడు. ఆయన మాటల్ని శ్రద్ధగా విన్నారు వాళ్ళు. పశువుల్తో ఇక్కడి వాళ్ళకూ, తమ ప్రాంతం వాళ్ళకూ వుండే సంబంధం గురించి ఆయన చెప్పిన మాటలమీద వాదించదల్చుకున్నట్టులేదు. తమ ప్రాంతం మీద ఆయనకున్న ఆగ్రహం సకారణమైనదో, అకారణమైనదో అట్లా వుంచితే, యీ ప్రాంతంలో మనుషులూ, పశువులూ కలిసివుండడానికి ఆయన చెప్పిన కారణంలో కొంతబలముందని, భావించినట్టు కనిపించింది. కక్షలుండే ప్రాంతం కాబట్టి, అవతలివాళ్ళు తమ పశువులకు హాని చేస్తారన్న భయంవల్లనో, బయటవుంటే ఏ జంతువులన్నా వాటిపైన దాడి చేయొచ్చనో...వాటిని బహుశా ఇంట్లోనే వుంచుకునివుంటారని, అంతకుముందు ఊహించినారట. ఏ కక్షలూలేని గ్రామాల్లోనూ, జంతువుల వునికేలేని ప్రాంతాల్లోనూ అలానే వుంటున్నట్టు తెలిసినాక, ఏ కారణం ఊహించడానికీ అవకాశం లేకుండాపోయింది. ఇప్పుడు ఆయన చెప్పిన కారణం నమ్మ తగిందిగానే కనిపించిందేమో! ఆ తర్వాత వాళ్ళు ఆ విషయం ఎత్తలేదు. వాళ్ళనోరు మూయించినందుకు, విజయం సాధించిన సంతోషం కలిగిందేమో, ఆయన తర్వాత వాళ్ళతో బాగనే వుండినాడు.

అయితే, ముసలాయన సంతోషానికి మూడోరోజునే ముప్పు ఏర్పడింది. "కల్లంలో కొట్టంవేసి, ఎద్దుల్నీ ఎనుముల్నీ అందులోకి మారుద్దాం" అన్నాడు మొదటిసారిగా మధు. తను మధుకేసీ, పక్కనే కంబాని కానుకుని దూడకు తలుగు పేడుతున్న ముసలాయనకేసీ చూస్తుండిపోయినాడు. "వాళ్ళ రోగం నీకూ అంటుకున్నట్టుందే" అన్నాడు, తలుగు నేలకేసి రుద్దుతూ. డెబ్బయేళ్ళు దాటినా ఇంకా దండల మీద కండలు పొంగడం కనిపిస్తోంది. "రోగం కాదు, ఆరోగ్యం అంటుకుంది" అని అంటించినాడు మధు.

"ఇప్పుడు పసుల్తో కల్చివుంటే రోగాలొస్తాయంటే, రేపు ముసలోళ్ళతో కల్చి వుంటే రోగాలొస్తాయని నన్నూ కల్లందొడ్లోకి తోల్తావు" అన్నాడు తన దిక్కుచూస్తూ. తన దిక్కు చూడడం ఎందుకంటే "చూసినావా! నీ కొడుకు వరస?" అనడం.

"మనుషులు ముసలోళ్ళయినా పశువులు కారులే, కల్లం దొడ్లోకి తోలడానికి" మధు అంత ధైర్యంగా ఎదురుదెబ్బ తీస్తాడనుకోలేదు. ముసలాయనకూడా ఆశ్చర్యపోయి, వాడి దిక్కు ఎగాదిగా చూసినాడు. అయితే, ఏమంటాడు? తను అన్నమాటనే వాడు తిప్పి కొట్టినాడు

"ఒరే...అబ్బిగా! గొడ్లను కడగా బెడ్తే సెడిపోతాయిరా. నామాటిను"

"కడగాపెడ్తానే ఎందుకు సెడిపోతాయి? ఇంట్లో పెట్టుకున్నోళ్ళందరూ బాగా చూసుకుంటున్నారా? మొన్న వాళ్ళతో పోట్లాడ్తివి. వాళ్ళకు పసుల మీద ప్రేమ లేదనీ, మనకేమో పొంగిపొర్లుతా వుంటాదనీ. వాళ్ళదిక్కే పసులెందుకు బాగుంటాయి? మన దిక్కు బక్కగా చచ్చేవాటి మాదిరి ఎందుకుంటాయి?"

" మన కెప్పుడూ కరువే! వాటికి మేత వుండదు. వాళ్ళకెప్పుడూ పచ్చి మేతే దొరుకుతాది. ఎందుకు బాగుండవు?"

"అంటే, మేత వుంటే పసులు వేరుగా వున్నా బాగుంటాయి. మేత లేకపోతే కలిసేవున్నా బాగుండవు. అంతేనా?"

"ఒక్క మేత సంగతే కాదు. ఏ గొడ్డు ఎట్టాటిదో తెలిసి వుండాల. ఒక్కొక్కటి ఒక రకంగా మేత తింటాది, నీళ్ళు తాగుతాది. మన వులిపిది బుసలు కొడ్తా, కుమ్ముతా మేత తింటాది. బట్టది శాంతంగా, నెమ్మదిగా మేత తింటాది. పన్లో కూడా రెంటికీ ఆ తేడా వుంటాది. వాటితో పనిసేసేవాడికి ఆ సంగతి తెలిసి వుండాల. తెలిసి వుండాలంటే వాటిని గమనించాల, గాట్లోమేత పడేస్తానే సరిపోదు. 'వాడు మనిషా? పశువా?' అంటాం. న్రులిపిది బుసలు కొడ్తా, కుమ్ముతా మేత తింటాది. బట్టది శాంతంగా, నెమ్మదిగా మేత తింట"బాగుంది. పసుల్ని ప్రేమగా చూసుకోడం అంటే మనిషి పశువు కావడమా? అయినా, కల్లం ఇంటికెదురుగ్గానే వుంది.

అందులో పసులుంటే, నువ్వూ చూసుకోడం అంటే మనిషి పశువు కావడమా? " నీతంటే సదువుకున్నోళ్ళూ, బయటతిరిగి నోళ్ళూవున్నా, వాళ్ళెవరూ పసులు వేరుగా వుండాలని ఎందుకు సెప్పలేదంటావు?"

"వాళ్ళకా ఆలోచనరాలేదు, చెప్పలేదు. ఏ ఆలోచనైనా అందరికీ ఒకేసారి రాదు. ఒకరో, ఇద్దరో చేస్తే, తర్వాత అవకాశం వున్న వాళ్ళందరూ చేస్తారు. ఆ అవకాశం లేనివాళ్ళు కూడా అవకాశం కోసం ప్రయత్నిస్తారు. ఆలోచన రాకపోతే, అవకాశం వున్నా ఉపయోగించుకోకుండా వుంటారు. ఏమార్పు అయినా ఇట్లనే వచ్చేది"

" ఆ మార్పు మంచిది గాకపోతే?"

"మార్పు అంటే ఇష్టం లేనివాళ్ళకు మంచిమార్పు కూడా మంచిది కానట్టే కనిపిస్తా వుంటుంది"

అప్పట్నుంచీ మధు ఆ ఆలోచనలోనే వున్నాడు. కల్లంలో అందుకోసం ఏర్పాట్లు ప్రారంభం కావడంతో, త్తా, తర్వాత అవకాశం వున్న వాళ్ళందరూ చేసె'కాపోనికి కండ్లముందరే గొడ్లుండాల' అనే మాటను తను తండ్రి నుంచీ విన్నాడు. ఆయన, ఆయన తండ్రినుంచీ విన్నాడు. అటు తండ్రుల తండ్రుల నుంచీ, ఇటు కొడుకుల కొడుకుల వరకూ యీమాట వింటూ వచ్చిందే. కేవలం వింటూ వచ్చింది కాదు. అది ఇక్కడి జీవిత విధానంగా వుండిపోయింది. ఎంతబలంగా నిలిచిందో తెలుసుకోవాలంటే..పసులు వేరుగా, మనుషులు వేరుగా వుండాలని ఎవరూ ఎన్నడూ అనుకోకపోవడం వల్ల తెలుసుకోవచ్చు.

అందుకే, వందల ఎకరాల భూమి వుండిన పెద్ద రైతులు కూడా పశువుల్తో కలిసి బతుకుతూ వచ్చింది. ఇంటి పక్కన సుకోవచ్చు.

తండ్రుల నుంచీ, ఇటు కొడుకుల కొడుకుల వరకూ యీమాట వింటూ వచ్చిందే. కేవలం వింటూ వచ్చింది కాదు. అది ఇక్కడి జీవిత విధానంగా వుండిపోయింది. ఎంతబలంగ. ఏత్త ఇళ్ళు కూడా పాత ఇళ్ల మాదిరే వుంటాయి. ఒక్కరికి రెండు ఇండ్లుంటాయి, గొడ్లను కాపురం చేయని ఇంట్లో కట్టేసుకోవచ్చు. అప్పుడు కూడా, మనుషులుండీ ఇంట్లో పశువులుండకూడదన్న ఆలోచన్తో కాదు. పెద్ద ఇంట్లో పశువులకు వసతి లేకపోతే, 'దోసెడు కొంపలో, పసులతొక్కిడి' లోనే వుంటారు. ఈ పద్ధతి సర్కారు ప్రాంతం వాళ్ళకు ఆశ్చర్యం కలిగిస్తుంది. మొన్న వచ్చినోళ్ళేకాదు, అంతకు ముందు అప్పుడప్పుడూ వచ్చినోళ్ళు కూడా అట్లనే ఆశ్చర్యపోయినారు. అందులో ఆశ్చర్య పోవలసిందేముందో తెలీక, ఇక్కడోళ్ళు ఆశ్చర్యపోయినారు.

" పొద్దాక బీడీలు తాగుతా వుండడమేనా? బీడీల్తో కడుపునిండుతాదా? బువ్వతినేది లేదా?" భుజం మీద చెయ్యేసి, కదుపుతూ అడిగిన రామసుబ్బమ్మ ప్రశ్నతో, బీడీ తుంటను విసిరేసి, కాళ్ళు కిందికి దించి మంచంలో కూచున్నాడు రామిరెడ్డి. కాళ్ళకింద మూడు నాలుగు బీడీ తుంటలు తగిల్నాయి, ఆలోచన్లో వుండి అదేమొయిన బీడీలు కాల్చినట్టుంది!

"నాయనా కొడుకు కొట్లాటలో ఏం యిన బీడీలు కాల్చినట్టుంది!

౨నిండుతాదా? బ"మీ నాయన్ది మరీ మొండి పట్టులేబ్బా! యాన్నో వుంటాండాయా? ఎదురుగ్గానే గదా!" విసుగు కూడా వుందేమో, మామూలు కంటే ఎక్కువ దీర్ఘాలు తీసింది.

"మధు అంతటితో వూరుకునేట్టు లేదు" అన్నాడు చిన్నగా.

"ఇంకేం చేస్తాడంట?"

"ఇంట్లో గాడిపాటునంతా మార్చి రెండు మూడు గదులు కట్టిస్తాడంట"

"ఇదెప్పుడూ అన్లేదు" అంది ఆశ్చర్యంగా.

"నాతో సెప్తానే వున్నాడులే. 'పసులు సెడిపోతాయనుకుంటే మల్లా ఇంట్లోకి మార్సుకుందాంలే, అని ముసలాయనకు సెప్పినా, ఇప్పుడు నువు గాడిపాటు లేకుండా సేస్తానంటే ఆయన వొప్పుకోనే వొప్పుకోడు. తొందరపడాకు. పసులు కల్లంలో వుండడం అలవాటైనాక సూద్దాం' అని సెప్పినా. మధు వినేట్టు లేదు. రెండూ జరగాలనే పట్టుతోనే వున్నాడు"

"గదులెందుకంట?" రామిరెడ్డి మాట్లాడలా.

"కాదు, గదులెందుకంట?" మళ్ళీ అదే ప్రశ్నను, రామిరెడ్డి మోకాలిమీద తడుతూ అడిగిందామె.

"ఒగ్గది మధుకూ, వాని రాబోయే భార్యకూ, ఇంగోటి ఇంటికెవరన్న స్నేహితు లొస్తే...." అని ఒక్కక్షణం ఆగి, "ఇంగోటి నీకూనాకూ అంట" అన్నాడు. ఈ మాట కూడా మామూలుగా చెప్పినట్టుందేకానీ, కొంచెం వణికిన స్వరమూ, ఆమెకు మాత్రమే....ఆమె హృదయానికి మాత్రమే చెప్పాలని చెప్పినట్టుండడమూ, అసలామాటను ప్రత్యేకంగా ఆఖర్న చెప్పడమూ...ఆమెకు అర్థమయ్యింది. అర్థమై సిగ్గుపడింది. ఆచీకట్లో ఒకరి ముఖం ఒకరికి కనిపించలేదు. ముఖం మీద బయటికి కనిపించేవాటిని చూడలేకపోయినా, లోపలి సంచలనం ఇద్దరికీ తెలుస్తోంది. సర్దుకోవాలనుకున్నట్టు ఇద్దరూ కొంచెం కదిలి కూచున్నారు.

"ఇప్పుడెందుకు మనగ్గది?" అని, పెద్దగా రాబోతున్న నిట్టూర్పును అణచుకుని, చిన్నదిగా రానిచ్చింది.

"ఓ యమ్మో! ఇదిగానీ ముసలాయనకు తెలిస్తే! 'పసుల్ను బయటికి పంపి, మీరందరూ గదులు కట్టిచ్చుకుని బయటికి రాకుండా అందులో వుంటారా' అని వూరంతా యాగీసెయ్యడా?"

"చేస్తాడు" అన్నట్టు, మౌనంతో సమాధానం చెప్పినాడు.

"ముసలాయనకు ఒగ్గది కట్టిచ్చి అందులో పడేస్తే సరిపోతాది" అని రామసుబ్బమ్మ నవ్వింది. రామిరెడ్డికీ నవ్వొచ్చింది.

"లేలే పోదాం" అంటూ లేచింది ఆమె. ఆయన లేచినాడు.

**      **      **

ఇంట్లో 'వుడక'గా వుంటాదని, రామిరెడ్డి బయట్నే పండుకుంటాడు. శివరాత్రి, ఉగాది మధ్యన తెల్లార్జామున సలిగా వుంటాది, అర్ధరాత్రి దాటేదాకా ఇంట్లో వుడకగా వుంటాది. పగలు మల్లా ఎండమండిపోతా వుంటాది. ఉగాదొచ్చినాక, వానలొచ్చేదాకా సామాన్యంగా ఎవరూ ఇండ్లలో పండుకోలేరు. వుడకకు వూపిరాడక సచ్చిపోతారు! సచ్చిపోయేంత వుడకకు తప్ప, మిగతాప్పుడు అందరూ ఇండ్లలోపండుకుంటానే వుంటారు. మిగతాప్పుడుండేది ఎప్పుడూ వుండే వుడక. ఆ వుడక ఇక్కడి బతుక్కుపట్టిన వుడక, కనుక అందరికీ తెలుసు. గాటిపాట్న పసులు బుసలు పెడ్తావుంటాయి. రొచ్చూ, పేడకళ్ళ వాసన. ఏ రోజుకారోజు గుంతల్లో నుంచీ రొచ్చు ఎత్తి, పేడదిబ్బలో పోసుకోకపోతే, రొచ్చు గాటిపాట్న పార్తా వుంటాది. పసుల్జీతగాళ్ళు లేకపోతే, రొచ్చు ఎత్తేది సామాన్యంగా ఆడోళ్ళే. పేడ కూడా ఎప్పటికప్పుడు తియ్యకపోతే, పసులు గాటిపాట్న కసాపిసా తొక్కుతావుంటాయి.

రాతిమిద్దెలు కాబట్టే, గోడలకు కిటికీలుండవు కాబట్టీ, చెమటలు కారిపొయ్యే వుక్క! ఎల్తురు రావడం కోసం మిద్దెమీద సిన్నసిన్న గవాసులు (గవాక్షాలు) వుంటాయి. సలికాలం, వానాకాలం ఇండ్లల్లో పండుకుంటే దోమలు పొగ మాదిరి సుట్టుకుంటాయి. పొగమాదిరి సుట్టుకునే దోమల్ను తప్పించుకోడానికి, గాట్లోని గడ్డో గాదమో వేసి పొగబెడ్తారు. పొగ బైటికి పోకుండా వుండేందుకు తలుపులూ, పైన గవాసులూ మూసుకుంటారు. ఎట్టావుంటాది? కొక్కులకు వూదరపెట్టినట్టుంటాది. పొగకూ, పసులబుసలకూ, వుక్కకూ వుక్కిరిబిక్కిరవుతూ, దగ్గుకుంటూ, దోమలకు తన్నుకుంటూ...పండుకోవాల. ఈ నరకం కొన్నాళ్ళది కాదు, కొందరిది కాదు. ఎన్నేళ్ళదో, ఎందరిదో! ఇప్పటాల అప్పుడు కరెంటు వుండేది గాదు, ఫ్యాన్లు యేసుకోడానికి. ఇప్పటికీ కరెంటో లేని వూళ్ళు ఎన్నో వున్నాయి గదా! కరెంటు వున్నా, లేకపోయినా ఇప్పటికీ మనుషులూ, పశువులూ కలిసేవున్నారు. " కొత్తగా పెళ్ళయిన వాళ్ళక్క్యూడా గదులుండవా?" అనడిగినారు వాళ్ళు.

**(ముగింపు వచ్చే సంచికలో)**